

ఇబ్రహీంపట్నం : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు

## రాష్ట్రంలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 13 : రాష్ట్రంలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అని ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో గెలిచేది తానేనని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వైఎస్సార్ పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ ఎన్నికలలో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలు నిర్ణయం తీసుకున్నారన్నారు. నియోజక వర్గంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మంచాల, ఇబ్రహీంపట్నం ఎంపీపీలు నర్మద, కృపేశ్, బీఆర్‌ఎస్ నాయకులు భరత్‌కుమార్, జర్కోని రాజు, శివసాయి, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మరోసారి ఆశీర్వదించండి

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీ పరిధిలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపాలిటీ పరిధి పెద్దఅంబర్‌పేటలోని లక్ష్మారెడ్డిపాలెం, మైత్రికుటీర్‌లో ఆయా కాలనీల్లో ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం ఆయా కాలనీల్లో ప్రచారం చేశారు. మేమంతా బీఆర్‌ఎస్ వెంటే ఉంటామని ఆయా కాలనీల ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా పెద్దఅంబర్‌పేటకు చెందిన పలువురు యువకులు. కిషన్‌రెడ్డి స మక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణరెడ్డి, వడ్డేపల్లి విజయేందర్‌రెడ్డి, బాలకృష్ణాగౌడ్, పిల్లి నగేశ్, ఎండీ సత్తార్, శేఖర్‌రెడ్డి, వెం కట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజు, నర్సింహాగౌడ్, అచ్యుత్, ఆయా కాలనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ దుద్యాల మండల నాయకులు, కార్యకర్తలు

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

### కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట, నవంబర్ 13 : కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీలో రోజురోజుకూ చేరికలు ఊపందుకుంటున్నాయి. కాంగ్రెస్ నుంచి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి గులాబీ గూటికి చేరుతున్నారు. సోమవారం బొంరాస్‌పేట మండలంలోని ఎనికేపల్లి గ్రామానికి చెందిన సంగం శ్రీనివాస్, వడ్డెరాజు, అంబటి మూలప్ప, ఫకీరప్ప, దస్తప్ప, వెంకటప్ప, సాల్వద్దీన్, సాయన్న, నర్సప్ప, శ్రీనివాస్, నర్సింహులు, కాశప్ప, మూడుమామిళ్లతండాకు చెందిన లక్ష్మణ్, ప్రకాశ్, అనిల్, రమేశ్, గోపాల్, సునీల్, రమేశ్, టేకులగడ్డతండా నుంచి మన్యానాయక్, పాండునాయక్, తిక్యానాయక్, రాజు, రమేశ్, రాములు, రవి, హీరూనాయక్, గోపాల్, పాండు, రాజు, రమేశ్, సాలిండాపూర్ తండా నుంచి దేవ్‌సింగ్, శిరాంనాయక్, శివ, దావుసింగ్,కిషన్, లక్ష్మణ్ తదితరులు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. దుద్యాల మండలం ముచ్చుగుట్టతండాకు చెందిన తుకారాం, శ్రీను, వినోద్, శ్రీనివాస్, కిషన్, రాకేశ్, అనిల్, లోకేశ్, రవి తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించడంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దుద్యాల మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు చాంద్‌పాషా, రైతుబంధు మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సేవాలాల్ సంఘం అధ్యక్షుడు దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మా బలం.. గులాబీ దళం

**మేమంతా బీఆర్‌ఎస్ వెంటే నడుస్తాం**

- కాంగ్రెస్, బీజేపీ, వైఎస్సార్ తెలంగాణ పార్టీలను వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు
- అభివృద్ధిని చూసి ఆదరించండి.. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల హామీ

## బీఆర్‌ఎస్ హయాంలోనే సుపరిపాలన

### విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 13: బీఆర్‌ఎస్ హయాంలోనే తెలంగాణకు సుపరిపాలన లభిస్తున్నదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం బీజేవైఎం నాయకుడు రమేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మినాజ్ పటేల్ ఆధ్వర్యంలో 16 మంది ఆటో యూనియన్ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి బీఆర్‌ఎస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజక వర్గం ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని ఆమె



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేవైఎం నాయకుడు రమేశ్, ఆటోయూనియన్ నాయకులు

కోరారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారు ఎస్ కే సలీం, లడ్డు అన్నారు. కార్యక్రమంలో నాయకుడు ఎస్‌కే ఆజాం పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

### ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య



ఎంపీ రంజిత్‌రెడ్డి, ఉద్యమకారుడు దేశమల్ల ఆంజనేయులు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల నాయకులు

చేవెళ్ల రూరల్, నవంబర్ 13 : బీఆర్‌ఎస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం ఇబ్రహీంపల్లి గ్రామ రెవెన్యూలోని బర్కల రాంరెడ్డి ఫాం హౌస్‌లో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని షాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 500 మంది నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దేశమల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు గులాబీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మండల పరిధిలోరి ఖానాపూర్, చన్‌వెళ్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు వేర్వేరుగా కలిసి ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా, సంక్షేమ పథలకు ఆకర్షితులై ప్రతి పక్షాలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరిచి క్యూ కడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శివప్రసాద్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింహులు, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, ఆలిండియా అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నాయకుడు బేగరి రాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎదిరె రాములు, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నరేందర్ గౌడ్, హన్మంత్ రెడ్డి, సర్పంచ్‌లు శేరి స్వర్ణలతాదర్శన్, విజయలక్ష్మీనర్సింహులు, గూడెం సురేందర్, సామ మాణిక్యారెడ్డి, భీమయ్య, లావణ్యాశంకర్, జహంగీర్, అనూషాసత్తయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫయాజ్, నరేందర్, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మద్దెల జంగయ్య, పెంటారెడ్డి, వంగ శ్రీధర్ రెడ్డి, శేరి రాజు, సాయినాథ్, రాంరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11 నామినేషన్ల తిరస్కరణ

- 133 నామినేషన్లకు ఆమోదం
- జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్ల బరిలో 71 మంది
- ఈ నెల 15 వరకు ఉపసంహరణకు గడువు

రంగారెడ్డి, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో అధికారులు 11 నామినేషన్లను తిరస్కరించారు. 133 నామినేషన్లను ఆమోదించారు. స్క్రూటినీ ప్రక్రియ అనంతరం 71 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ని లిచారు. ఈ నెల 3 నుంచి 10 వరకు నామినేషన్లను స్వీకరించారు. ఈ మూడు నియోజకవర్గా ల్లో 82 మంది అభ్యర్థులు 144 నామినేషన్లను దాఖలు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 39 మంది అభ్యర్థులు 58 సెట్లు నామినేషన్లను దాఖలు చేశారు. సోమవారం ఆర్‌వో కార్యాలయంలో నిర్వహించిన నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా లేని నాలుగు నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 35 మంది అభ్యర్థులకు సంబంధించిన 54 నామినేషన్లను ఆమోదించారు. చేవెళ్లలో 19 మంది అభ్యర్థులు 38 సెట్లు దాఖలు చేయగా నాలుగు నామినేషన్ల తిరస్కరణ అనంతరం 34 నామినేషన్లు ఆమోదించగా 15 మంది బరిలో నిలిచారు. షాద్‌నగర్‌లో 24 మంది 48 సెట్లు దాఖలు చేయగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 45 నామినేషన్లు ఆమోదించగా.. ఎన్నికల బరిలో 21 మంది నిలిచారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన అభ్యర్థుల నామినేషన్లు ఏవీ.. తిరస్కరణకు గురి కాలేదు. ఈనెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఎన్నికల బరిలో ఎంతమంది ఉంటారన్నది తేలనున్నది.